కాంగ్రెస్ కుయుక్తులను తిప్పికొట్టాలి

- పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పోచారం దిశానిర్దేశం

తగిలేపల్లిలో మాట్లాడుతున్న మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

వర్ని, మే 2: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇప్పుడు మళ్లీ లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లకోసం ప్రజల వద్దకు వస్తున్నదని మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. కాంగ్రెస్ మోసాన్ని ప్రజలకు వివరిస్తూ ఆ పార్టీ కుయుక్తులను తిప్పికొట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. మండలంలోని జలాల్‌పూర్, తగిలేపల్లిలో కార్యకర్తలతో గురువారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలతోపాటు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని, వాటిని ప్రజలకు వివరించాలని సూచించారు. రైతుల సంక్షేమం కోసం కృషి చేసిన సర్కారు కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. నిరుపేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ ఇండ్ల బిల్లులు ఇవ్వకపోతే కలెక్టరేట్ ఎదుట తన కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన చేస్తానని స్పష్టం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ వర్ని మండల అధ్యక్షుడు కల్లాలిగిరి, వైస్ ఎంపీపీ దండ్ల బాలరాజు, గుజ్జ శంకర్, మాజీ సర్పంచ్ మైసం వెంకటేశ్వర్లు, పండరి, దత్తు, అల్లం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు గ్రామాల్లో బాజిరెడ్డి గోవర్ధన్ ప్రచారం

ఇందల్వాయి, మే 2 : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ శుక్రవారం కార్నర్ మీటింగ్, ఎన్నిక ప్రచారాల్లో పాల్గొననున్నట్లు బీఆర్ఎస్ మండల నాయకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బాజిరెడ్డితోపాటు రాజ్యసభ సభ్యుడు కేఆర్.సురేశ్‌రెడ్డి, జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్ హాజరవుతారని పేర్కొన్నారు. గన్నారం గ్రామంలో ఉన్న గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం ఉదయం 10 గంటలకు కార్నర్ మీటింగ్ ఉంటుందని, ఉదయం 11 గంటలకు మెగ్యానాయక్ తండాలో స్టేట్ కార్నర్ మీటింగ్, సాయంత్రం 5 గంటలకు సిర్నాపల్లిలోని గాంధీ విగ్రహం వద్ద, సాయంత్రం 6.30కు నల్లవెల్లిలో గాంధీ విగ్రహం వద్ద, రాత్రి 7.30 గంటలకు ఎల్లారెడ్డిపల్లిలో ప్రచారం చేస్తారని, బీఆర్ఎస్ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

5న ఎగ్జిబిషన్ ప్రారంభం

సుభాష్‌నగర్, మే 2 : జిల్లాకేంద్రంలో అఖిల భారత వ్యవసాయ పారిశ్రామిక ప్రదర్శన (ఎగ్జిబిషన్)నుఈ నెల 5వ తేదీన ప్రారంభించనున్నట్లు సొసైటీ ఉపాధ్యక్షుడు దాసరి నర్సింహులు, సొసైటీ సీనియర్ ప్రతినిధి గంగారెడ్డి తెలిపారు. కంఠేశ్వర్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఎగ్జిబిషన్ ఏర్పాట్లను వారు గురువారం పరిశీలించారు. జూన్ 12వ తేదీ వరకు వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుందని, మొత్తం 250 స్టాళ్లను ఏర్పాటుచేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు రామచంద్రారెడ్డి, రమేశ్‌రెడ్డి, లక్కంరెడ్డి, వినోద్‌కుమార్, దిగంబర్, భక్తవత్సలం నాయుడు, సాంబయ్య పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలి

- పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ

పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ

డిచ్‌పల్లి, మే 2 : ఎండలు తీవ్రంగా ఉన్నందున గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ, జిల్లా పంచాయతీ అధికారి చక్రవర్తి తరుణ్‌కుమార్ సూచించారు. డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులతో వారు గురువారం సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. తాగునీరు, ఉపాధిహామీ పనులు, పారిశుద్ధ్యం, ఇంటి పన్ను వసూలు తదితర అంశాలపై సమీక్షించి, పలు సూచనలు చేశారు. గ్రామాల్లో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డీఆర్డీవో సాయాగౌడ్, డీఎల్పీవో శ్రీనివాస్, డిచ్‌పల్లి ఎంపీడీవో రవీందర్, ఇందల్వాయి, ధర్పల్లి, మండలాల ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, డీపీఎం నరహరి, జిల్లా పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అంత్యక్రియల నిర్వహణకు ఆర్థిక సాయం

కోటగిరి, మే 2 : పొతంగల్ మండలం హెగ్డోలి గ్రామానికి చెందిన గంధపు గంగవ్వ, అదే గ్రామానికి చెందిన సోన్‌కాంబ్లే భారతి గురువారం ఉదయం మృతి చెందారు. వారి అంత్యక్రియల నిర్వహణకు స్థానిక ఎంపీటీసీ ఉమారాంబాబు ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబాలను పరామర్శించి, రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.

'ఇస్కాన్'లో వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం

సుభాష్‌నగర్, మే 2: జిల్లాకేంద్రంలో ఉన్న ఇస్కాన్ మందిరంలో విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులను ఇస్కాన్ మహారాజ్ భక్తి జీవన్‌దాస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం ముఖ్యమని, భక్తి, ధ్యానం, సంస్కారం ద్వారా జీవితాన్ని సుఖమయం చేసుకోవచ్చని అన్నారు. విద్యార్థులు చిన్న వయస్సులోనే భక్తి మార్గాన్ని ఎంచుకోవడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని చెప్పారు.

కంప్యూటర్ సౌకర్యం కల్పించాలి

డిచ్‌పల్లి, మే 2 : గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్‌ను టీయూ గిరిజన శక్తి అధ్యక్షుడు శ్రీనురాథోడ్ నాయక్, నాయకులు హైదరాబాద్‌లో గురువారం కలిశారు. టీయూలో ఆన్‌లైన్ పరీక్షల సన్నద్ధం కోసం కంప్యూటర్ సౌకర్యం కల్పించాలని, పుస్తకాలను అందుబాటులో ఉంచాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

బోధన్ రూరల్, మే 2: పెగడపల్లి గ్రామంలో ప్రీమియర్ లీగ్ సీజన్-1 క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ యూత్ ఆధ్వర్యంలో టోర్నమెంట్‌ను గ్రామపెద్దలు విష్ణువర్ధన్‌రెడ్డి, పోతారెడ్డి, మాజీ సర్పంచ్ గుండారం శంకర్, విండో చైర్మన్ రాజారెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు ఉన్నారు.

బీఆర్ఎస్‌కు మద్దతుగా ముమ్మర ప్రచారం

బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి నాయకుల ప్రచారం

జిల్లాకేంద్రంలో ప్రచారం చేస్తున్న అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా

మోస్రాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి



నవీపేటలో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

ఖలీల్‌వాడి/మోస్రా (చందూర్)/ డిచ్‌పల్లి/ధర్పల్లి/ సారంగాపూర్ / సిరికొండ, మే 2 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ముమ్మర ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హయాంలో చేపట్టిన అభివృద్ధి, అమలుచేసిన సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పిస్తున్నారు. కరపత్రాలను పంచుతూ కారు గుర్తుకే ఓటు వేసి బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

జిల్లాకేంద్రంలోని 50వ డివిజన్ (అప్నా బజార్)లో అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా.. బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి డబ్బులు అందడం లేదన్నారు. 6 గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం.. మహిళలకు ఫ్రీ బస్సు ప్రయాణం తప్ప చేసిందేమీ లేదని అన్నారు. బీజేపీ ఎంపీ అర్వింద్ ఐదేండ్లుగా జిల్లాకు చేసిందేమీ లేదన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి.. అధికారంలోకి రాగానే మాట మార్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన వెంట మేయర్ దండు నీతూకిరణ్, 50వ డివిజన్ అధ్యక్షుడు సదానంద్, ప్రభాకర్‌రెడ్డి, సిర్ప రాజు, సుజిత్‌సింగ్, సత్యప్రకాశ్, సూదం రవిచందర్, సుజిత్‌సింగ్ ఠాకూర్, సత్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

మోస్రా మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులతో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. అంతకుముందు మరిగమ్మను ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు గుత్ప విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ పిట్ల ఉమా శ్రీరాములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, వంగ సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి మండలంలోని సుద్దపల్లిలో బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పుప్పాల గీత ప్రచారం చేశారు.

ధర్పల్లి మండలకేంద్రంలోని మద్దుల్ అటవీ ప్రాంతంలో ఉపాధిహామీ కూలీలతో ఎంపీపీ నల్ల సారిక మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధిని వివరించారు. బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కూలీలను పలుకరించి, ఓఆర్ఎస్, పండ్ల రసాలను అందజేశారు. ఎండల నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు నల్ల హన్మంత్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ చెలిమెల చిన్నారెడ్డి, డైరెక్టర్ సబావత్ శ్రీనివాస్‌నాయక్, కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ మాజిద్, నజీర్ పాల్గొన్నారు. నగర శివారులోని సారంగాపూర్‌లో బీఆర్ఎస్ మండల మైనార్టీ నాయకుడు ఎండీ అక్బర్ నవాజుద్దీన్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే అబద్ధాలను మరోసారి నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజు, గణేశ్, గులాబ్‌సింగ్, సాయిరాం, తాహెర్, వహీద్ అలీ, సోహెల్ పాల్గొన్నారు.

సిరికొండ మండలంలోని ముషీర్‌నగర్‌లో వైస్ ఎంపీపీ తోట రాజన్న, నాయకుడు రాజేందర్ ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు.

ఇందూర్‌లో గులాబీ జెండాను ఎగురవేస్తాం

రెంజల్/ నవీపేట్, మే 2: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించి ఇందూర్‌లో గులాబీజెండాను ఎగురవేస్తామని జడ్పీచైర్మన్, బోధన్ ఎన్నికల ఇన్‌చార్జి దాదన్నగారి విఠల్‌రావు అన్నారు. రెంజల్ మండలం దూపల్లిలోని పార్టీ మండల అధ్యక్షుడు భూమారెడ్డి నివాసంలో మండల ఎన్నికల బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. బాజిరెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ మండలాధ్యక్షుడు భూమారెడ్డి, తెలంగాణ శంకర్, మాజీ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి వికార్‌పాషా, రాఘవేందర్, తిరుపతి హన్మండ్లు (బుజ్జి), మల్లేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

బాజిరెడ్డి గెలుపు ఖాయం

నవీపేట, ఏప్రిల్2: ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ భారీ మెజారిటీతో గెలువడం తథ్యమని జడ్పీ చైర్మన్ బోధన్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి దాదన్నగారి విఠల్‌రావు అన్నారు. నవీపేట స్టేషన్ ఏరియాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నర్సింగ్‌రావు, నాయకులు అబ్బన్న, లోకం నర్సయ్య పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చని కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని

ఎడపల్లి, మే 2: అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్‌కు పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని బోధన్ మాజీ ఎమ్మెల్యే సతీమణి ఆయేషా ఫాతిమా అన్నారు. జడ్పీ చైర్మన్ దాదాన్న గారి విఠల్‌రావుతో కలిసి ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఆమె ప్రచారం నిర్వహించారు. బోధన్ నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని ఎన్నికల సమయంలో చెప్పి ఇప్పటికీ హామీని నెరవేర్చలేదని అన్నారు. ఎంపీపీ శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీరాం పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

మాక్లూర్, మే 2: మండలంలోని గుంజలి, కొత్తపల్లిలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు రంజిత్, మహేశ్, సుధాకర్, మహేశ్, శంకర్, ఒడ్డెన్న, శ్రీనివాస్, సాయిలు, గంగయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే స్థితిలో లేరు

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

ఆలూర్‌లో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి

నందిపేట్/ ఆర్మూర్‌టౌన్, మే 2 : అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేయని కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మేస్థితిలో లేరని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఆలూర్‌లో కేఆర్ సురేశ్‌రెడ్డితో కలిసి గురువారం రాత్రి రోడ్ షో ద్వారా ప్రచారం చేశారు. కల్లబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే సమయం వచ్చిందన్నారు. ప్రజలు ఒక్కసారి అవకాశం కల్పిస్తే పార్లమెంట్‌లో గళమెత్తి జిల్లాను అభివృద్ధి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. డొంకేశ్వర్ మండల కేంద్రంలో ఎంపీ సురేశ్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ విఠల్‌రావు, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డితో కలిసి ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ప్రచారం నిర్వహించారు.

ఎడపల్లి మండలం జాన్కంపేట్‌లో మాట్లాడుతున్న ఆయేషా ఫాతిమా



మద్దుల్ అటవీ ప్రాంతంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ఎంపీపీ నల్ల సారిక

ముషీర్‌నగర్‌లో ఉపాధిహామీ కూలీలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

పోలింగ్ నిర్వహణను నిశితంగా పరిశీలించాలి

మైక్రోఅబ్జర్వర్ల శిక్షణ తరగతుల్లో కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

కంఠేశ్వర్, మే 2 : ఎన్నికల్లో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పోలింగ్ సరళిని పరిశీలించేందుకు నియమించిన మైక్రో అబ్జర్వర్లకు కలెక్టరేట్‌లో గురువారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్నికల సాధారణ పరిశీలకురాలు ఎలిస్ వజ్ ఆర్ శిక్షణ కార్యక్రమంలో మైక్రోఅబ్జర్వర్లకు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్‌కు ముందురోజు ఉదయం 7 గంటలకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకుని సామగ్రిని పరిశీలించాలని, మాక్‌పోలింగ్ నిర్వహించారా అన్నది సరిచూసుకోవాలని అన్నారు. పోలింగ్ విధుల్లో జోక్యం చేసుకోవద్దని మైక్రోఅబ్జర్వర్లకు సూచించారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, మైక్రో అబ్జర్వర్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

నియోజకవర్గాలకు బ్యాలెట్ యూనిట్ల తరలింపు

జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ నుంచి నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లను కట్టుదిట్టమైన భద్రత మధ్య గురువారం తరలించారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ పర్యవేక్షణలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తరలింపు ప్రక్రియ నిర్వహించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సాకేత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

రక్తహీనతపై గర్భిణులకు అవగాహన

గర్భిణులకు అవగాహన కల్పిస్తున్న మండల వైద్యాధికారిణి ప్రసన్నప్రియ

ఏర్గట్ల, మే 2: గర్భిణులు రక్తహీనత బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారిణి ప్రసన్నప్రియ అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో అమ్మ ఒడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణులు వైద్య సిబ్బంది సూచనలు పాటించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది సూచనలమేరకు ఆరోగ్య, రక్త పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వ దవఖానల్లోనే డెలివరీ చేయించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిపోర్టింగ్ అధికారి ఆకుల మారుతీగౌడ్, పీహెచ్ఎన్ సుకన్య, సూపర్‌వైజర్ విజయ, హెల్త్ అసిస్టెంట్ పండరి, ఏఎన్ఎంలు కల్పన, వీణ, శ్యామల, సుమ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

బాల్‌బ్యాడ్మింటన్ శిక్షణా శిబిరం ప్రారంభం

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న పీడీ శ్యామ్

మోర్తాడ్, మే 2: మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గురువారం బాల్‌బ్యాడ్మింటన్ వేసవి శిక్షణా శిబిరాన్ని జిల్లా యువజన, క్రీడాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించారు. తిమ్మాపూర్ విద్యార్థులు బాల్‌బ్యాడ్మింటన్‌లో జాతీయస్థాయిలో రాణిస్తూ గ్రామానికి పేరుతీసుకువస్తున్నారని, మరింత శిక్షణ పొంది క్రీడానైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి, పీడీ శ్యామ్ అన్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యుడు మురళి పాల్గొన్నారు.

బ్రాహ్మణ సేవా సమాజ్ కమిటీ రద్దు

శక్కర్‌నగర్, మే 2: బోధన్ పట్టణ బ్రాహ్మణ సేవా సమాజ్ కమిటీ కాలపరిమితి ముగియడంతో రద్దు చేశారు. గురువారం బోధన్ పట్టణంలోని బ్రాహ్మణగల్లీలోని దక్షిణముఖి హనుమాన్ మందిరం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో పాత కమిటీని అందరి అభిప్రాయంతో రద్దు చేశారు. నూతన కమిటీ నియామకం కోసం అడ్‌హక్ కమిటీని ఏర్పాటు చేశారు. కన్వీనర్‌గా నరేశ్ కుమార్ కులకర్ణి, దత్తాద్రిరావు కులకర్ణిని నియమిస్తూ తీర్మానం చేశారు. అడ్‌హక్ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ నూతన కమిటీని త్వరలోనే ఎన్నుకుంటామని తెలిపారు.

6న ద్విచక్ర వాహనాల వేలం

ఏర్గట్ల, మే 2: మూడు ద్విచక్ర వాహనాలకు ఈనెల 6న వేలం వేయనున్నట్లు మోర్తాడ్ ఎక్సైజ్ సీఐ గుండప్ప గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కేసుల్లో పట్టుబడిన టీవీఎస్ ఎక్స్‌ఎల్100తోపాటు రెండు తన్‌వాల్ ఎలక్ట్రిక్ స్కూటీలను వేలం వేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు 25 శాతం ఈఎండీ చెల్లించి మోర్తాడ్ ఎక్సైజ్ స్టేషన్ వద్ద వేలంలో పాల్గొనాలని సీఐ పేర్కొన్నారు.

డిచ్‌పల్లిలో సీఆర్పీఎఫ్ బలగాలు గురువారం కవాతు నిర్వహించాయి. ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో డిచ్‌పల్లి సీఐ మల్లేశ్, ఎస్సైలు మహేశ్, మనోజ్, తిరుపతి, సర్కిల్ సిబ్బంది, సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఫక్రుద్దీన్, శంకర్ యాదవ్‌తోపాటు మొత్తం 52 మంది ఫోర్స్ డిచ్‌పల్లి రైల్వేస్టేషన్ నుంచి ఘన్‌పూర్ వరకు కవాతు చేశారు.

– డిచ్‌పల్లి, మే 2

మహిళ మెడలో నుంచి చైన్ చోరీ

- దొంగను పట్టుకొని దేహశుద్ధి చేసిన స్థానికులు

వినాయక్‌నగర్, మే 2 : నగరంలోని త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం ఓ మహిళ మెడలో నుంచి దుండగుడు బంగారు గొలుసు తెంచుకొని పారిపోతుండగా స్థానికులు పట్టుకొని దేహశుద్ధి చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పుష్ప సుభాష్‌నగర్ రామాలయానికి వచ్చి తిరిగి వెళ్లేందుకు బయటికి రాగా.. ముఖానికి మాస్క్ ధరించి అటుగా నడుచుకుంటూ వచ్చిన ఓ దుండగుడు రోడ్డుపై ఏదో పడిపోయిందని సదరు మహిళతో చెప్పాడు. ఆమె వెనక్కి తిరిగి చూడగానే మెడలో నుంచి బంగారు చైన్ తెంచుకొని పరుగెత్తాడు. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు దుండగుడిని పట్టుకొని దేహశుద్ధి చేశారు. నిందితుడిని మూడో టౌన్ పోలీసులకు అప్పగించారు. ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆటో చోరీ.. వెంబడించి పట్టుకున్న పోలీసులు

శక్కర్‌నగర్, మే 2: బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి షేక్ ఇస్మాయిల్‌కు చెందిన ఆటో చోరీకి గురైంది. బాధితుడు గురువారం మధ్యాహ్నం కోర్టుకు తన ఆటోలో వచ్చి అంబేద్కర్ చౌరస్తా వద్ద నిలిపి ఉంచాడు. కోర్టు నుంచి బయటికి వచ్చి చూడగా ఆటో కనిపించలేదు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పట్టణ సీఐ వీరయ్య పోలీసులతో గాలింపు చర్యలు చేపట్టారు. బెల్లాల్ నుంచి ఊట్‌పల్లికి ఆటో వెళ్తున్నట్లు గుర్తించి పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. ఆటోను స్వాధీనం చేసుకొని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

తనిఖీలో రూ.7.44లక్షల నగదు పట్టివేత

వినాయక్‌నగర్, మే 2 : జిల్లాకేంద్రంలో పోలీసులు గురువారం నిర్వహించిన తనిఖీల్లో రూ.7.44 లక్షల నగదు పట్టుబడినట్లు సీఐలు వెల్లడించారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గంజ్ ఏరియాలో ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు సూచనల మేరకు తనిఖీలు చేపట్టారు. నేతి శ్రావణ్ వద్ద రూ.4లక్షల నగదు లభించినట్లు పోలీసులు తెలిపారు. నగర సీఐ నరహరి సూచనల మేరకు టూ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎస్సై రాము, ఏఎస్సై రామకృష్ణ, సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. శివాజీనగర్‌లో చెన్న శివకుమార్ వద్ద రూ.3.44 లక్షల నగదును పోలీసులు గుర్తించారు. వారి వద్ద సంబంధిత ధ్రువపత్రాలు లేకపోవడంతో నగదును సీజ్ చేసి, ఎన్నికల అధికారులకు అప్పగించినట్లు పోలీసులు వెల్లడించారు.

నందిపేట్‌లో అగ్నిప్రమాదం

నందిపేట్, మే 2 : మండల కేంద్రంలోని ఓ ఇంట్లో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. బీడీ ప్యాకింగ్ చేస్తూ జీవనం సాగించే గజం గణేశ్ తన భార్య పద్మతో కలిసి అద్దె ఇంట్లో నివాసముంటున్నాడు. పద్మ దేవుని వద్ద దీపం వెలిగించి